జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 22, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# తెలంగాణలో భారీగా పెరిగిన చికెన్ ధరలు



- కిలో బ్రాయిలర్ చికెన్ ధర రూ. 300 నుండి 320 మార్కుకు చేరిక
- అదే దారిలో కోడిగుడ్ల ధరలు 7 రూ నుండి 9 రూపాయలు
- ఉత్పత్తి తగ్గడం, దాణా ఖర్చులే కారణమంటున్న వ్యాపారులు




# మున్సిపల్ ఎన్నికలలో... కాషాయ జెండా ఎగరాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలి
- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- అత్తాపూర్లో డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగిరేలా కష్టపడి పని చేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ లో డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయాన్ని రాజన్న గారి నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి తో కలిసి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పార్టీ

5లో..

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



- ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళుతున్నానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ?ంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి బుధవారం పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ

వివరాలు 2లో..

# కంటోన్మెంట్ అభివృద్ధికి విలీనమే ఏకైక మార్గం

- 2వ రోజు రిలే నిరాహార దీక్షలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం



బోయిన్‌పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమే ఏకైక మార్గమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు బుధవారం కొనసాగింది. ఈ దీక్షకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత, టీపీసీసీ అధికార ప్రతినిధులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్,

4లో..

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి

# ఆడబిడ్డలకు వరం

- -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్ మండలం ఖానాపూర్ లో 50 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




5లో..

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన నూతన రథం

**-అంగరంగ వైభవంగా రథ ప్రారంభోత్సవం**

**-వెంకటేశ్వర స్వామి నూతన రథం ప్రత్యేక పూజలు చేసిన సుమంత్ రెడ్డి దంపతులతో జంపన ప్రతాప్**



**బోయిన్‌పల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం రాబోయే బ్రహ్మోత్సవ వేడుకలకు సన్నద్ధమవుతోంది. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగించేందుకు ప్రత్యేకంగా నూతనంగా తయారు చేసిన రథాన్ని బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. బోయిన్‌పల్లికి చెందిన దంపురు సుమంత్ రెడ్డి -- శిరీష దంపతులు సుమారు రూ. 12 లక్షల వ్యయంతో నూతన రథాన్ని తయారు చేయించి ఆలయ కమిటీకి అందజేశారు. ఈ నూతన రథ ప్రారంభోత్సవం మరియు రథ స్థల పూజలు బోయిన్‌పల్లి సిండికేట్ బ్యాంక్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముదం నర్సింహా యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, నూతన రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి "జై శ్రీరామ్", "నమో వెంకటేశాయ" నామస్మరణలతో రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ,దేవాలయ అభివృద్ధి, పరిరక్షణలో భక్తుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. నూతన రథాన్ని అందించిన సుమంత్ రెడ్డి -- శిరీష దంపతుల కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. జాతరలు, ఉత్సవాలు హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు రామాయణం, భగవద్గీత వంటి ధార్మిక గ్రంథాలపై అవగాహన కల్పిస్తూ ఆలయాల వైపు ఆకర్షించాలని సూచించారు. రథయాత్రల్లో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక రథాల్లో ఊరేగించడం, రథాన్ని లాగడం ద్వారా మోక్షం లభిస్తుందన్న భక్తుల విశ్వాసం భక్తి--సంప్రదాయం--సంస్కృతుల సమ్మేళనానికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, లక్ష్మణ్, యాదయ్య, సాంబశివరావుతో పాటు వివిధ ఆలయాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

**-హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**



**కూకట్ పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు లో సెవెరేజ్ నీరు కలుస్తున్న కారణంగా, గుర్రపు డెక్క పెరిగి దోమల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడి కాలనీ వాసుల ఇబ్బంది మేరకు జిహెచ?ంసి డిప్యూటీ కమిషనర్ వారి సిబ్బందితో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క నిండి ఉండడం వలన దగ్గరి కాలనీల ప్రజల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ఘటనలు పెరిగాయని, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించి, జీహెచ్?ఎంసీ డిప్యూటీ కమిషనర్ తో కలసిన తొలిగంటలలోనే ఎంటమాలజీ, శానిటేషన్, ఇంజనీరింగ్, విభాగాలతో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సరస్సును పరిశీలించి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, సరస్సులోని గుర్రపు డెక్కను తొలగించి శుభ్రత చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ?ంసి డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, కీటక శాస్త్రం సూపర్వైజర్ నరసింహ వారి సిబ్బంది, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఆల్విన్ వార్డు ఇంజనీరింగ్ ఏఈ యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, శానిటేషన్ డీఈఈ శంకర్ గణేష్, ఏఈఈ బన్సీ పటేల్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వారి సిబ్బంది, ఇరిగేషన్ ఏఈ సర్వేశ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**- ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళుతున్నానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ?ంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి బుధవారం పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. కాలనీలో కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు రోడ్డు మీద ఉండి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసులు కార్పొరేటర్ కి తెలియచేయగా, విద్యుత్ స్తంభాలను వెంటనే స్థానభ్రంశం చేసి రోడ్డు ప్రక్కన అమర్చాలని కార్పొరేటర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, సి హెచ్. అశోక్, పాండు, వై. శ్రీనివాస్, రాము, ఆర్. వి. రమణ, సారాయి కృష్ణ, షౌకత్ అలీ మున్నా, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, జిహెచ?ంసి అధికారులు ఎస్. ఆర్. పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి. నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్. ఎఫ్. ఎ వెంకటరెడ్డి ఽ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సహకారంతో మ్యాన్ హోల్స్ మూతలు ఏర్పాటు

**-గుండె గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ంలోనీ పాత ఉమ్మడి మియా పూర్ డివిజన్ లో పలు సమస్యలను పరిష్కరింప చేస్తు న్న బిజెపి సీనియర్ నాయ కుడు గుండె గణేష్ ముదిరాజ్ అధికారుల సహకారంతో హెచ్ ఎం టి నుండి జెపి నగర్ వెళ్ళే దారిలో మ్యాన్ హోల్స్ మూతలు పగిలి పోవడంతో వాహనాల రాకపోకలకు, ప్రజ లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి, మ్యాన్ హోల్స్ మూతలు ఏర్పాటు చేయిస్తున్నాడు. ప్రజలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతోనే ఈ పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపాడు. అధికారులు సహకారంతో మరిన్ని ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయొచ్చని ఆయన పేర్కొన్నాడు. ఇప్పటి వరకూ అధికారులు బాగా సహకరిస్తున్నారని, కొన్ని సందర్భాల్లో పనులు ఆలస్యం అయినప్పటికీ తమ పార్టీ నాయకుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నామని, ఇదే స్ఫూర్తి తో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలిపాడు.

# నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే గారిని కలువడం జరిగింది. ఫణిగిరి కాలనీ నూతన కమిటీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కాలనీ అభివృద్ధిలో అన్ని విధాలా తోడు ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర?స్ పార్టీ నాయకులు తోట మహేష్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి. ఫణిగిరి కాలనీ కూసగుండ్ల లక్ష్మీ నరసింహ స్వామి గుడి చైర్మన్ కృష్ణారెడ్డి,విశ్వప్రేమ్,కాలనీ సభ్యులు నరేందర్ రెడ్డి,నూతన కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు శ్రీగంధం సుబ్బారావు,జనరల్ సెక్రటరీ జగ్ భూషణ్ సింగ్, కోశాధికారి రవి కుమార్,ఆర్గనైసింగ్ సెక్రటరీ జగన్,నర్సింహ రావు, నర్సింహారెడ్డి,ఓం కిరణ్,నర్సింహ ,కార్యనిర్వహాకులుశ్రీనివాస్,రాములు, విజయ్,నరేం దర్,అశోక్, గోవర్ధన్,రాకేష్,( శవణ్, గణేష్,రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సరూర్ నగర్ చెరువు సుందరీకరణకు శ్రీకారం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గడ్డిఅన్నారం డివిజన్ ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి. సరూర్నగర్ చెరువు సుందరీకరణలో భాగంగా బుధవారం ఉదయం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఐపీఎస్ వివిధ విభాగాల అధికారులతో కలిసి సరూర్నగర్ చెరువు వద్ద పర్యటించారు. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి కమిషనర్ గారితో కలిసి చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సరూర్నగర్ చెరువు దిగువ ప్రాంతంగా ఉన్న గడ్డిఅన్నారం డివిజన్?లో చెరువులో పూర్తిగా సిల్ట్, మురుగు నీరు కలవడం, అలాగే ప్రస్తుతం ఉన్న ఎస్టిపి సరిపోకపోవడం వల్ల డివిజన్ ప్రజలు నీటి కాలుష్యం, దుర్వాసన, దోమల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు..ప్రజల సమస్యలను సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ శ్రీ ఏ.వి. రంగనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, కార్పొరేటర్లు గతంలో చేసిన ఫిర్యాదులను పరిశీలించేందుకు బుధవారం సరూర్నగర్ చెరువు వద్ద పర్యటించామని తెలిపారు. చెరువు సుందరీకరణ జరగకపోవడం వల్ల గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అన్నారు రెండు నెలల్లో సరూర్నగర్ చెరువు సుందరీకరణ పనులు ప్రారంభిస్తామని, ఒక సంవత్సరంలో పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. చెరువు పార్క్ ప్రహరీ వద్ద వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎస్టిపి సరిపోకపోవడంతో అధికారులతో సమీక్షించి ఎస్టిపి సామర్థ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని, అలాగే సరూర్నగర్ చెరువులోకి వస్తున్న మురుగు నీటిని పూర్తిగా తొలగించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, ఇరిగేషన్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చెయ్యండి

## - ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు రాలు విజయ



**బాలానగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఐద్వా బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25నుండి28వరకు జరిగే ఐద్వా మహాసభ లను జయప్రదం చెయ్యాలని బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ లో జెండా ఎగరావేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు రాలు ఏ. విజయ పాల్గొని వారు మాట్లాడుతు దేశం లోని అన్నీ రాష్ట్ర ల నుండి మహాసభ లకు ప్రతినిధులు గా వస్తున్నారు. 4రోజులపాటు మహాసభ లు జరుగుతాయి అని అన్నారు. మహిళకు జరుగుతున్న అన్యాయాలపై చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణ కోసం తీర్మాణాలు వస్తాయి అని అన్నారు. దేశం లో మహిళలను సెకండ్ కేటగిరీగా చూపే వివక్షను లేకుండా చేయాలని పని ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐద్వా అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. 25వ తారీఖున జరిగే భారీ బహిరంగ సభకు అందరూ వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాధవి లత, నర్జిన్, మబ్జాన్, సునీత, సహారా బేగం, క్షమిమ్, సాబీరా, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఐడిబిఐ బ్యాంక్ 10 లక్షల రూపాయల పరికరాలు

## హయత్ నగర్ నుండి సిబ్బందిపై ఫిర్యాదుల వెల్లువ అనస్తీసియా సిబ్బంది తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు డిసిహెచ్ అనురాగిణి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 21(ప్రజాజ్యోతి)** ఐడిబిఐ హయత్ నగర్ బ్రాంచ్ వారి సహకారంతో ప్రభుత్వ బడులకు, కళాశాలలకు, బ్యాంకుల నుండి ఇచ్చే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సిఎస?ర్) నిధుల్లో భాగంగా హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు సుమారు పది లక్షల రూపాయల విలువైన ఎక్విప్మెంట్స్( పరికరాలను) 40 బెడ్స్,10 సిలిండర్స్,4 క్యాష్ కార్ట్స్,10 బీపీ ఆపరేటర్స్, బెడ్స్ మ్యాట్రెస్ తో పాటుగా ఇతర పరికరాలను హయత్ నగర్ బ్రాంచ్ ఐడిబిఐ బ్యాంకు వారు బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్టిక్ కోఆర్డినేటర్స్ హాస్పిటల్ సర్వీసెస్( డిసిహెచ్స్) అనురాగిణి ఐడిబిఐ బ్యాంక్ సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ సూపరిండెంట్ రవీందర్ నాయక్, ఐడిబిఐ బ్యాంకు సిబ్బంది,వైద్య సిబ్బంది తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ అనురాగిణి మాట్లాడుతూ హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు పరికరాల రూపంలో సాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఐడిబిఐ బ్యాంకు నిర్వాహకులను ఆమె అభినందించారు. నిరుపేదలకు తమ వంతు సాయం అందించాలని చొరవ తీసుకొని ముందుకు రావడం అభినందనీయమన్నారు. మనం ఎంత సాయం చేస్తాం అనేది ముఖ్యం కాదని, మనం చేసే సాయం ఎంత మందికి లబ్ధి చేకూరిందనేది ముఖ్యమన్నారు. అనంతరం ఐడిబిఐ బ్యాంకు వారు 10 లక్షల రూపాయల పరికరాలను హాస్పిటల్ కి అందించేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. వారికి హెల్త్ సెంటర్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అనంతరం ఐడిబిఐ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ దావాఖానాకు 10 లక్షల రూపాయల విలువైన పరికరాలను అందించడం ఆత్మ సంతృప్తిని ఇచ్చిందన్నారు. రోగులకు ఈ రూపంలో సేవ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

**అనస్తీసియా సిబ్బందిపై పలు ఫిర్యాదులు,తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు**

అనస్తీసియా సిబ్బంది పై ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయని, డ్యూటీ కి వచ్చి బయట కేసులు చూస్తున్నారంటూ అందుకు సంబంధించిన రుజువులను కూడా చూపిస్తామంటూ గుర్తు తెలియని నెంబర్ల నుండి హయత్ నగర్ హాస్పిటల్ పై ఫిర్యాదులు వస్తున్నాయని సిబ్బంది తమ తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని డిసిహెచ?స్ అనురాగిణి హెచ్చరించారు. కొందరు వైద్యులు టైం కు తమ విధులకు హాజరు కావడం లేదని,రోగులకు అందుబాటుతో ఉండడం లేదని కంప్లైంట్స్ పునరావృతం అయితే సీసీ కెమెరాలు ఫుటేజీలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం హాస్పిటల్ సిబ్బంది తో మాట్లాడుతూ రోగులకు డైట్ సక్రమంగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. జీతాలు సకాలంలో అందుతున్నాయా అంటూ ప్రశ్నించారు. అనంతరం శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతూ హాస్పటల్ పరిసరాలను అన్నివేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది డి సి హెచ్ ఎస్ తో మాట్లాడుతూ ఏడుగురు మహిళలు ఇద్దరు పురుషులు శానిటేషన్ విధులు నిర్వర్తిస్తున్నామని, పదివేల రూపాయల జీతం తమ కుటుంబ పోషణకు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒకే యూనిఫామ్ తో కాలం గడుపుతున్నామని, సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరడంతో అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. హాస్పిటల్ మొత్తానికి ఇద్దరు సెక్యూరిటీ మాత్రమే ఉన్నారని దీంతో తమపై భారం పెరుగుతోందని సెక్యూరిటీ లు తెలపడంతో మరో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. మెడికల్ సూపరిండెంట్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది డీసీహెచ?స్ అనురాగిణిని శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పురుషోత్తం రాజు, చిన్నపిల్లల వైద్యులు డా: గోపాల్,డా: స్వాతి,డా. తిరుపతి, ఓ బి జి డా: ఉమాదేవి, అనాస్తియా సిబ్బంది డా: రఘునాథ్,డా: సందీప్,డా. శ్రీకర్, జనరల్ సర్జన్ డా. లక్ష్మీనరసింహ, డెంటిస్ట్ డా:జ్యోతి, ఐడిబిఐ బ్యాంక్ ఏజీఎం సర్ఫ్రాజ్ అహ్మద్ సౌధాగర్, ఏజీఎం ఎల్ కూనల్, మేనేజర్ పి హరికృష్ణ, బ్రాంచ్ మేనేజర్ హయత్ నగర్ జానీ గుగులోత్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక నిధుల ఆడిట్ (ఎల్ఎఫ్) డైరెక్టరేట్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్



**హైదరాబాద్, 2026 జనవరి 21:**

సంస్థాగత యంత్రాంగాన్నీ, వృత్తిపరమైన సమర్థతనూ, స్థానిక ప్రభుత్వాలకు బాధ్యత వహించే ప్రాథమిక ఆడిటింగ్ సంస్థల (పీఏఐ) ఆడిట్ పద్ధతులనూ బలోపేతం చేయడం లక్ష్యంగా – స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టరేట్లు (డీఎల ఫ), రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం.. గ్రామీణాభివృద్ధి అంతర్గత ఆడిట్ కేంద్రం (సీఐఏఆర్డీ), జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ హైదరాబాద్?లోని ఎనఆర్డీపీఆర్‌లో మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించాయి. అంతర్జాతీయ స్థానిక సంస్థల ఆడిట్ కేంద్రం (ఐసీఏఎల్) సహకారంతో 2026 జనవరి 19 నుంచి 21 వరకు ఈ సంస్థలు వర్క్‌షాప్ ను నిర్వహించాయి. ముగింపు సమావేశానికి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ సంజయ మూర్తి, ఎన్ఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ మనీశ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ లోహానీ హాజరయ్యారు. ఐసీఏఎల్ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్.కె. ధర్మదర్శి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 23 రాష్ట్రాల డీఎల్ఎఫ్ఏలు, రాష్ట్ర ఆడిట్ విభాగాలు, ఈఎల్ఎఫ్ఏలకు చెందిన 41 మంది అధికారులు, వివిధ రాష్ట్రాల ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరళ్లూ, అకౌంటెంట్ జనరళ్లూ ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ యు. హేమంత కుమార్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. స్థానిక నిధుల ఆడిటింగ్‌లో ఎదురవుతున్న సవాళ్లు, పీఏఐ పరిణతిని అంచనా వేయడం, కాగ్ సాంకేతిక మార్గనిర్దేశమూ – సహకార యంత్రాంగం వంటి అంశాలపై చర్చలు జరిగాయని ఆయన వివరించారు. వీటితోపాటు ఆడిట్ ప్రణాళిక, రిపోర్టింగ్, స్థానిక సంస్థలతో సమన్వయం వంటి అంశాల్లో అనుభవాలను పంచుకోవడంపై ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టర్లు ఐదు ప్రధాన అంశాలపై బృందాలుగా చర్చించారు. ఇందులో పీఏఐ పరిణతి, వర్చువల్ ఆడిట్ విధానం, గ్రామ పంచాయతీల రిమోట్ ఆడిట్, తనిఖీ నివేదికలూ, ఆడిట్ ప్రణాళికల ప్రామాణీకరణ వంటి అంశాలున్నాయి. అలాగే ఐటీ, కృత్రిమ మేధ, కాట్స్ సాధనాలను ఉపయోగించి టీజీఎస్?ను బలోపేతం చేయడంపైనా వారు చర్చించారు. స్థానిక సంస్థల పాలనలో ఆడిట్ పరిధినీ, నాణ్యతనూ, పారదర్శకతనూ పెంపొందించడంలో.. సరళీకృత, ప్రామాణిక ఆడిట్ వ్యవస్థల ఆవశ్యకతను ఈ బృంద చర్చలు స్పష్టం చేశాయి. అలాగే సాంకేతికత సాయంతో రిమోట్ ఆడిట్ విధానాలను అవలంభించడంతోపాటు.. ఆడిట్ అనంతర చర్యలనూ, నిబంధనల అమలు యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని సూచించాయి. క్షేత్రస్థాయిలో డీఎలఫల సామర్థ్యాన్ని పెంపొందించాల్సి ఉందని పేర్కొన్నాయి. సదస్సులో పాల్గొన్న వారితో భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సంభాషించారు. వివిధ బృందాలు సమర్పించిన ప్రజెంటేషన్లను అభినందిం చిన ఆయన.. పలు రాష్ట్రాలు లేవనెత్తిన సవాళ్లనూ, వారు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలనూ పరిగణనలోకి తీసుకుంటామన్నారు. తగిన చర్యలు తీసుకోవడంతోపాటు వ్యవస్థాగత మెరుగుదల కోసం.. త్వరలో జరగబోయే అన్ని రాష్ట్రాల కార్యదర్శుల వర్క్‌షాప్‌లో వీటిని ప్రదర్శిస్తామని తెలిపారు. ఎనఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ ముగింపు ఉపన్యాసంతో ఈ వర్క్‌షాప్ ముగిసింది. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను సత్కరించారు.

# కంటోన్మెంట్ అభివృద్ధికి విలీనమే ఏకైక మార్గం





## -2వ రోజు రిలే నిరాహార దీక్షలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం

**బోయిన్‌పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమే ఏకైక మార్గమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు బుధవారం కొనసాగింది. ఈ దీక్షకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత, టీపీసీసీ అధికార ప్రతినిధులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, సనత్?నగర్, కూకట్‌పల్లి ప్రాంతాల నుంచి వచ్చిన కాలనీ, బస్తీల పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంఘీభావం తెలిపిన వారందరికీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నామినేటెడ్ వ్యవస్థ**

అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజులు యువరాజులకు రాజ్యాలను అప్పగించినట్లే కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ వ్యవస్థతో నయా రాచరికాన్ని నడుపుతోందని విమర్శించారు. రాజ్యాలు అంతరించిపోయినా బిజేపీ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఈటెల రాజేందర్‌పై ప్రశ్నల వర్షం**

హుజూరాబాద్‌లో ప్రజలు ఓడించిన ఈటెల రాజేందర్?ను మల్కాజ్‌గిరి ప్రజలు గెలిపించారని గుర్తు చేసిన ఎమ్మెల్యే, రాజకీయ పునర్జన్మ ఇచ్చిన ప్రజలకు బహుమతిగా కంటోన్మెంట్ ప్రజలపై నామినేటెడ్ వ్యవస్థను మోపుతారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎంపీ ఈటెల రాజేందర్ నామినేటెడ్ వ్యవస్థ రద్దు చేయించి, విలీన ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**30 ఏళ్లుగా అభివృద్ధి వెనుకబాటు**

కేంద్ర ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలు, కంటోన్మెంట్ బోర్డు ఆంక్షల వల్ల ఈ ప్రాంతం సుమారు 30 ఏళ్లుగా అభివృద్ధిలో వెనుకబడ్డదని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించకుండా, స్థానిక ప్రజాపాలన లేకుండా కంటోన్మెంట్ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు.

**విలీనం లేకపోతే ఢిల్లీ వరకూ పోరాటం**

రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలోపు కంటోన్మెంట్ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వరకైనా పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా సంఘీభావం తెలపడం చూస్తే, కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్ష న్యాయమైనదని స్పష్టమవుతోందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.

# స్థానిక నిధుల ఆడిట్ (ఎల్ఎఫ్) డైరెక్టరేట్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్



**హైదరాబాద్, 2026 జనవరి 21:** సంస్థాగత యంత్రాంగాన్నీ, వృత్తిపరమైన సమర్థతనూ, స్థానిక ప్రభుత్వాలకు బాధ్యత వహించే ప్రాథమిక ఆడిటింగ్ సంస్థల (పీఏఐ) ఆడిట్ పద్ధతులనూ బలోపేతం చేయడం లక్ష్యంగా – స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టరేట్లు (డీఎలఫ), రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం.. గ్రామీణాభివృద్ధి అంతర్గత ఆడిట్ కేంద్రం (సీఐఏఆర్డీ), జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ హైదరాబాద్‌లోని ఎనఆర్‌డీపీఆర్‌లో మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించాయి. అంతర్జాతీయ స్థానిక సంస్థల ఆడిట్ కేంద్రం (ఐసీఏఎల్) సహకారంతో 2026 జనవరి 19 నుంచి 21 వరకు ఈ సంస్థలు వర్క్‌షాప్ ను నిర్వహించాయి. ముగింపు సమావేశానికి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ సంజయ మూర్తి, ఎన?ఆర్?డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ మనీశ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ లోహానీ హాజరయ్యారు. ఐసీఏఎల్ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్.కె. ధర్మదర్శి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 23 రాష్ట్రాల డీఎలఎఫ్‌ఏలు, రాష్ట్ర ఆడిట్ విభాగాలు, ఈఎల్?ఎఫ్?ఏలకు చెందిన 41 మంది అధికారులు, వివిధ రాష్ట్రాల ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరళ్లూ, అకౌంటెంట్ జనరళ్లూ ఈ వర్క్?షాపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ యు. హేమంత కుమార్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. స్థానిక నిధుల ఆడిటింగ్‌లో ఎదురవుతున్న సవాళ్లు, పీఏఐ పరిణతిని అంచనా వేయడం, కాగ్ సాంకేతిక మార్గనిర్దేశమూ – సహకార యంత్రాంగం వంటి అంశాలపై చర్చలు జరిగాయని ఆయన వివరించారు. వీటితోపాటు ఆడిట్ ప్రణాళిక, రిపోర్టింగ్, స్థానిక సంస్థలతో సమన్వయం వంటి అంశాల్లో అనుభవాలను పంచుకోవడంపై ఈ వర్క్?షాప్ ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టర్లు ఐదు ప్రధాన అంశాలపై బృందాలుగా చర్చించారు. ఇందులో పీఏఐ పరిణతి, వర్చువల్ ఆడిట్ విధానం, గ్రామ పంచాయతీల రిమోట్ ఆడిట్, తనిఖీ నివేదికలూ, ఆడిట్ ప్రణాళికల ప్రామాణీకరణ వంటి అంశాలున్నాయి. అలాగే ఐటీ, కృత్రిమ మేధ, కాట్స్ సాధనాలను ఉపయోగించి టీజీఎస్‌ను బలోపేతం చేయడంపైనా వారు చర్చించారు. స్థానిక సంస్థల పాలనలో ఆడిట్ పరిధినీ, నాణ్యతనూ, పారదర్శకతనూ పెంపొందించడంలో.. సరళీకృత, ప్రామాణిక ఆడిట్ వ్యవస్థల ఆవశ్యకతను ఈ బృంద చర్చలు స్పష్టం చేశాయి. అలాగే సాంకేతికత సాయంతో రిమోట్ ఆడిట్ విధానాలను అవలంభించడంతోపాటు.. ఆడిట్ అనంతర చర్యలనూ, నిబంధనల అమలు యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని సూచించాయి. క్షేత్రస్థాయిలో డీఎలఫల సామర్థ్యాన్ని పెంపొందించాల్సి ఉందని పేర్కొన్నాయి. సదస్సులో పాల్గొన్న వారితో భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సంభాషించారు. వివిధ బృందాలు సమర్పించిన ప్రజెంటేషన్లను అభినందించిన ఆయన.. పలు రాష్ట్రాలు లేవనెత్తిన సవాళ్లనూ, వారు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలనూ పరిగణనలోకి తీసుకుంటామన్నాం. తగిన చర్యలు తీసుకోవడంతోపాటు వ్యవస్థాగత మెరుగుదల కోసం.. త్వరలో జరగబోయే అన్ని రాష్ట్రాల కార్యదర్శుల వర్క్‌షాప్‌లో వీటిని ప్రదర్శిస్తామని తెలిపారు. ఎనఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ ముగింపు ఉపన్యాసంతో ఈ వర్క్?షాప్ ముగిసింది. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను సత్కరించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### హైదర్ గూడలో సివరేజ్ పైపు లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన

**రాజేంద్రనగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్ గూడ డివిజన్ లో 16 లక్షల రూపాయల నిధులతో చేపట్టే సివరేజ్ పైపు లైన్ పనులకు కార్పొరేట్ సంగీతతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్ లలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేష్, ప్రవీణ్ రెడ్డి, మహేందర్' మ్యాడం రమేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శివారు ప్రాంతమైన హయత్ నగర్ ప్రతి ఇంటికి కనీస మౌలిక సదుపాయాలు

### - డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని గాయత్రి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ నిర్మాణానికి సుమారు వ్యయం రూ 47 లక్షలతో, ఇంటర్నల్ లైన్స్ సుమారు వ్యయం రూ 11. 50 లక్షలతో కూడిన పూర్తయిన పనులను మరియు సొంత నిధులతో నిర్మించుకున్న కాలనీ సంక్షేమ సంఘ భవనాన్ని జిహెచ?ంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా సంక్షేమ భవన నిర్మాణానికి కార్పొరేటర్ తన వంతు సహాయంగా 15, వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తమ సొంత నిధులతో ఒక తాటి పైకొచ్చి కాలనీ వాసులందరూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అయినా ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి ఓ మంచి ఆలోచనతో సంక్షేమ భవనాన్ని నిర్మించుకోవడం హర్షనీయమని కాలనీవాసులు అందరికీ పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. శివారు ప్రాంతమైన గాయత్రి నగర్ కాలనీకి మొదటిగా భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ తేవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా, రోడ్ల మధ్యలో షీట్ రాక్స్ బండరాయిలు వచ్చిన అదనపు నిధులను తెప్పించి మరి కాలనీకి ట్రంక్ లైన్ నిర్మాణం చేసుకోవడం జరిగింది. ఆ తర్వాత ఇల్లులు నిర్మాణమైన చోటా ప్రతి ఇంటికి ఇన్నర్ లైన్స్ కూడా నిర్మించుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సి.సి రోడ్ల నిర్మాణానికి కూడా మరో రెండు మూడు నెలలు కృషి చేస్తానని, ఈ మొదటి నెలలో మాత్రం కాలనీకి మెయిన్ రోడ్ గా ఉన్న రోడ్డుకు సి.సి రోడ్డు నిర్మించుకోబోతున్నామని శుభవార్తను తెలియజేశారు. కొంతమంది నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిని గ్రహించి మీరే వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఎప్పుడు డివిజన్ అభివృద్ధి కోసం ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం పోరాడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు రాజు యాదవ్, జయతేజ చౌదరి, బాలకృష్ణ, అర్లయ్య, సత్యనారాయణ, అంజి, నరసింహ, నాగరాజు, శ్రీకాంత్ యాదవ్, గంగాధర్ చారి, సాయికృష్ణ, పెద్ద బాలకృష్ణ, రమేష్ మరియు కాలనీ మహిళా మణులు, బిజెపి నాయకులు నక్కరాజేష్‌గౌడ్, కోటయ్య, రమేష్ చారి, యాదగిరి గౌడ్, పారంద సాయి మరయు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడలో ప్లాట్ల యజమానులను బెదిరించి కబ్జాకు యత్నం

### - కడీలు ధ్వంసం, డబ్బులు ఇవ్వాలని యజమానులకు బెదిరింపులు

### - ఇద్దరిపై శంషాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కేసులు నమోదు



**రాజేంద్రనగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి)** ప్లాట్ల యజమానులను బెదిరించి కడీలు ధ్వంసం చేసి కబ్జాబ్ చేసి ఎందుకు వ్యాప్తించిన ఇద్దరిపై శంషాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామంలో చోటుచేసుకుంది. ప్లాట్ యజమాని నిమ్మ దివిజందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత 2020 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామపంచాయతి పరిధిలో లక్ష్మి మెగాసిటీ-2 అనే వెంచర్ లో 800 గజాల నాలుగు ప్లాట్ లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే చౌదర్ గూడా గ్రామానికి చెంది న మన్నే కరుణాకర్ మన్య సుధాకర్ ఇద్దరు వ్యక్తులు తన ప్లాట్ లోకి అక్రమంగా చొరబడి కడియలను ధ్వంసం చేసి కబ్జా చేయడానికి ప్రయత్నించారని, ఇదేంటని అడిగితే బెదిరి ంపులకు దిగుతున్నారన్నారు. ఈ భూమి మాది ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరించారు. నీ ప్లాట్లు నీకు కావాలంటే 5 లక్షల రూపా యలు తమకు ఇవ్వాలని, లేకుంటే ప్లాటు జోలికొస్తే చంపుతామని బెదిరిస్తున్నారని వాపో యారు. గతంలోని మన్నే సుధాకర్ మన్నే కరుణాకర్లపై శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశానని అప్పటికే వారిపై రెండు కేసులు ఉన్నాయన్నారు. ఇప్పుడు కూడా మళ్లీ ఫ్లాట్ దగ్గరికి వచ్చి బెదిరిస్తున్నారని అన్నారు. వీరు గ్రామంలోని ఎంతోమంది ప్లాట్ల యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు పోలీసులు అతనిపై కఠిన చర్యలు తీసుకొని తన ప్లాటు తనకు ఇప్పించాలని వేడుకున్నారు.

# మొక్కలను పెంచడం వలన అవి భవిష్యత్తులో సమాజానికి ఆక్సిజన్ అందిస్తాయి

**పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే**

**గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ప్రారంభించిన పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**





**రాజేంద్రనగర్ జనవరి 21 (ప్రజా జ్యోతి)** మొక్కలను పెంచడం వలన అవి భవిష్యత్తులో సమాజానికి ఆక్సిజన్ అందిస్తాయని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో బుధవారం గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజు నాటిన మొక్కలను ఒక చిన్న బిడ్డల సంరక్షించాలని సూచించారు. మొక్కలను ప్రేమతో పెంచితే అవి భవిష్యత్తులో సమాజానికి ఆక్సిజన్ తో పాటు ఆశను కూడా అందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు నాటిన మొక్కలను నాలుగు సంవత్సరాల పాటు సంరక్షిస్తే పట్టభద్రులు అయ్యే సమయంలో ఆ మొక్కతో పాటు విద్యార్థి ఫోటోను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ తో పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇది విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను మరింతగా పెంపొందించే వినూత్న ఆలోచనగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎడిఏ డైరెక్టర్ ప్రసాద్,ఐఎఫస్ శ్రీనివాస్,ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే ద్వారా పర్యావరణహిత జీవన విధానాలు, పచ్చదనం పెంపొందించడం, వనరుల సుస్థిర వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ లో తమ వృత్తి జీవితంలోనూ పర్యావరణ అనుకూల విధానాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ పాల్గొని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ముఖ్య అతిథులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీఎస్సీ ఏజీ మొదటి సంవత్సర విద్యార్థులు సుమారు 500 మొక్కలను నాటారు.

# నిరుపేదలకు ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**రూ. 1 లక్ష 50 వేల విలువైన ఎల్ఓసి చెక్కు పంపిణీ**



**శేరిలింగంపల్లి,జనవరి 21 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా ఉపయో గపడ ుతోందని గచ్చిబౌలి డివిజన్ కా ర్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్‌కు చెందిన మహాదేవప్ప అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర?ఫ్)కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన అనంతరం సీఎంఆర?ఫ్ ద్వారా రూ. 1 లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల?సి మం జూరు చేయబడింది. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తో కలిసి ఆ ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పేదలకు అండగా నిలిచే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేసేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం

**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గండిపేట్ మండలం ఖానాపూర్ లో 50 మందికి కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,జనవరి 21 (ప్రజా జ్యోతి)** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా గండి పేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండి పేట మండలం ఖానాపూర్ లోని కమ్యూనిటీ హాలులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద ప్రజల ఆడబిడ్డలకు వరం లాంటివి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ? 500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,నాయకులు వెంకటేష్ యాదవ్, నర్సింహ, రెవెన్యూ సిబ్బంది, జిహెచ?ంసి సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరాలి

**-కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలి**

**-చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**అత్తాపూర్లో డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగిరేలా కష్టపడి పని చేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ లో డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయాన్ని రాజన్న గారి నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి తో కలిసి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డికి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది అన్నారు. ఇష్టం వచ్చినట్టు జిహెచ్ఎంసి లో డివిజన్లు విభజించారన్నారు. ప్రజాభిప్రాయం లేకుండానే డివిజన్లను హైదరాబాద్ జిహెచ?ంసి లో కలపడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాజేంద్రనగర్, శంషాబాద్ లోని డివిజన్లను సైబరాబాద్ లో కలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావత్రిక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పోరాడాలని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వైస్ శ్రీధర్, కొమురయ్య, కాడెం సుధాకర్, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, స్టార్ రాజు, వెంకట్ రెడ్డి, శశికాంత్ శర్మ, సోల్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, విజయ స్వామి, విమల్ శర్మ, చేతన్ సింగ్, జిత్తు సింగ్, శ్రీపాలే రెడ్డి, సందీప్, రాజశేఖర్ రెడ్డి, సరిత రెడ్డి, విజయ రెడ్డి, అనురాధ, కృష్ణవేణి, గుర్పీత్ సనరేష్, నరేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ నాయకులను గ్రామాలలో తిరుగనివ్వం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను విమర్శించే స్థాయి మీకు లేదు**

**రేడియల్ రింగ్ రోడ్డుతో నష్టపోయే రైతులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండ**

**శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**



**రాజేంద్రనగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ నాయకులను గ్రామాలలో తిరుగనివ్వం అని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, రేడియల్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూములు కోల్పోయి నష్టపోతున్న రైతులకు ప్రతి ఎకరాకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలను వివరించి, సమగ్ర పరిష్కారం సాధిస్తామని తెలిపారు. నిన్న నిర్వహించిన అఖిలపక్ష ధర్నాలో ఇతర రాజకీయ పార్టీలను ఆహ్వానించకుండా కేవలం బీఆర్?ఎస్ నాయకులే పాల్గొని రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు. గత పది సంవత్సరాల పాలనలో బిఆర్?ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమంపై నిజమైన శ్రద్ధ చూపలేదని, రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. టీఆర్?ఎస్ నాయకులు ఎన్ని ధర్నాలు నిర్వహించినా ప్రజలను, రైతులను మభ్యపెట్టే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా నాలుగు సార్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రకాష్ గౌడ్ ను విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ది అన్నారు. ఎమ్మెల్యే పై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిఆర?స్ నాయకులు గ్రామాలను తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్కుడ, చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు చౌట శేఖర్, దేవేందర్, తొంట అశోక్,లిగమయ్య, చందనవెల్లి శ్రీనివాస్, వెంకటయ్య, లింగ నవీన్, లక్ష్మణ్,గణేష్, మోహన్ రావు, నీరటి శేఖర్, నీరటి కృష్ణ, కుమార్ గౌడ్, గుండాల విశ్వనాథ్, ప్రభు, నీరటి జంగయ్య, మల్లేష్, అజీజ్, టిల్లు, గడ్డం సందీప్, జగదీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ వారోత్సవాలు 2026

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్**

**- టైగర్ ఎస్టిమేషన్ వారోత్సవాల్లో భాగంగా చేవెళ్లలో సర్వే**

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా పులుల సంఖ్య, జీవవైవిధ్యం మరియు అడవుల పరిరక్షణ లక్ష్యాలను అంచనా వేయడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ వారోత్సవాలు -- 2026 నిర్వహిస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్ తెలిపారు. ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ వారోత్సవాలు -- 2026 భాగంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలో సర్వేలు కొనసాగుతున్నాయి. చిలుకూరు మరియు ముడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుండగా బుధవారం రెండో రోజు మాంసాహార జంతువుల ఎస్టిమేషన్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ముడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్?లో ట్రయల్ పాత్ సర్వే నిర్వహించినట్లు చెప్పారు. ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ కార్యక్రమం ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం మూడు రోజులపాటు మాంసాహార జంతువులపై ఎస్టిమేషన్ చేపడతామని, ఈ వారోత్సవాలు ఈ నెల 20 నుంచి 25 వరకు కొనసాగుతాయని వెల్లడించారు. మూడు



రోజుల పాటు లైన్ ట్రాంజెక్ట్ సర్వే ద్వారా డేటా సేకరణ జరుగుతుందని తెలిపారు. ట్రయల్ పాత్ సర్వే మాంసాహార జంతువుల కోసం నిర్వహిస్తామని, లైన్ ట్రాంజెక్ట్ (ఆర్బిఓ పద్ధతి) ద్వారా శాకాహార జంతువుల ఉనికిని గుర్తిస్తామని వివరించారు. మాంసాహార జంతువులు సాధారణంగా ట్రయల్ పాత్?లలోనే సంచరిస్తాయని, వాటి అడుగుజాడలు, చెట్లపై గిరకలు, గోకిన గుర్తుల ఆధారంగా గుర్తింపు చేస్తామని తెలిపారు. ప్రజల్లో అడవి పరిరక్షణపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం

**ట్రాఫిక్ అవగాహనలో పాల్గొన్న సీఐ తిరుపతి రాజు, నందారెడ్డి**



**బోయిన్‌పల్లి, జనవరి 21. (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాదవ్ పార్కింగ్ ఏరియాలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్?స్పెక్టర్ నందిరెడ్డి, తిరుపతి రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ ఎస్?ఐ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని, వివిధ ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్లు ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఇన్?స్పెక్టర్ తిరుపతి రాజు మాట్లాడుతూ, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్లు, ప్రయాణికులు పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తామని తెలిపారు.

# నారాయణ కళాశాలలో విద్యార్థుల అవగాహనకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 21(ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడే మీ లక్ష్యంగా పోలీసులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ నారాయణ కళాశాలలో ఇంటర్ విద్యార్థులతో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత అవగాహనపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు లేకుండా మనల్ని మనం రక్షించుకుంటూ ఇతరులకు హాని చేయకుండా ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి మూడు నిమిషాలకు ఒక ప్రాణం కోల్పోవడం జరుగుతుందని, ఒకరి నిర్లక్ష్యం ఫలితం మరొకరి ప్రాణాలను బలి తీసుకుంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి నియంత్రించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించడానికి కళాశాలలకు వెళుతుంటారని, ఈ క్రమంలో కొంచెం నిర్లక్ష్యం ఫలితంగా భారీ మూల్యం చెల్లించుకునే పరిస్థితులు దాపురిస్తాయన్నారు. ఇంటి నుండి బయటకి వెళ్లిన సమయం నుండి తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకునే వరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఒకరి నిర్లక్ష్యం ఫలితంగా మరో కుటుంబంలో విషాదం చోటు చేసుకుంటుంది అన్నారు. భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన పెంచుకొని ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ మన జాగ్రత్త మనకు శ్రీరామరక్ష అని, రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిర్లక్ష్యంగా వాహనం నడప రాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని ఇవన్నీ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతాయన్నారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకొని కుటుంబ సభ్యులకు స్నేహితులకు ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భూపతి గట్టుమల్లు మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో మనం ఎంత జాగ్రత్తగా వాహనాలు నడుపుతున్న ఎదుటివారి నిర్లక్ష్యం ఫలితంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయి అన్నారు. అందుకే రోడ్లపై వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస? బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు చాలామంది వ్యక్తులు హెల్మెట్ ధరించకపోవడంతో తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు విడుస్తున్నారని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస? లు వెంకట్ రెడ్డి, కృష్ణ, వనస్థలిపురం ట్రాఫిక్ ఆర శ్రీశైలం, నారాయణ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మీ బాధ్యత!

**--మీడియా ద్వారా విస్తృతంగా ప్రజలకు చేరాలి**

**-భద్రత నియమాలు పాటిస్తేనే సేఫ్**

**-మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదాన్**






**మేడ్చల్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** రోడ్డెక్కిన వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించడం ద్వారా క్షేమంగా గమ్యాన్ని చేరుతారని మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ తెలిపారు. బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో స్థానిక మీడియా ప్రతినిధులతో సిఐ మధుసూదన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, నియమ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని చేపడుతున్న కార్యక్రమాలు మీడియా ద్వారా ప్రజల్లోకి చేరి అవగాహన తీసుకురావాలని కోరారు. "అరైవ్ అలైవ్" 2026 పేరిట ప్రజల్లో విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహనను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం రోడ్డు భద్రతపై ఓ కానిస్టేబుల్ పాడిన పాట వాహనదారులను ఆలోచింపచేసేలా ఉంది. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బ్రహ్మం రోడ్డు భద్రత, వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై పాడిన పాట సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. పోలీసు సోదరుడు బ్రహ్మం పాట ద్వారా రోడ్డు భద్రతపై అవగాహనను పెంచేందుకు చేసిన ప్రయత్నాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# కంటోన్మెంట్ లో భారీ ఎన్‌డీపీఎల్ మద్యం స్వాధీనం

**బోయిన్ పల్లి, జనవరి 21. (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్‌లో ఎక్సైజ్ పోలీసులు భారీ మొత్తంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో రూ. 8 లక్షల విలువైన 261 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. కంటోన్మెంట్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించిన ఓ విందు కార్యక్రమంలో అతిథులకు మద్యం సరఫరా చేసేందుకు తక్కువ ధర ఉన్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్?ను అక్రమంగా కొనుగోలు చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఫంక్షన్?కు మద్యం తరలించేందుకు ఉపయోగించిన వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి బొల్లారం కు చెందిన పాడే శ్రీధర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనుమతి లేకుండా ఎన్?డీపీఎల్ మద్యం వినియోగం, విక్రయం చట్టరీత్యా నేరమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ జనవరి 22(ప్రజా జ్యోతి)** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై కొలువున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 55వ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈనెల 22 అనగా రేపటి నుంచి మూడు రోజుల పాటు అద్వితీయంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయడంతో పాటు స్వామివారి కృపాకటాక్షాలు పొందాలన్నారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా ఈనెల బ్రహ్మోత్సవాలలో భాగంగా 23న నిర్వహించనున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైకుంఠ రామాలయం కళ్యాణ మండప నిర్మాణం



**బోయిన్ పల్లి, జనవరి 21. (ప్రజా జ్యోతి):** శ్రీ వైకుంఠ రామాలయం కళ్యాణ మండప నిర్మాణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ సందర్భంగా స్వామి వారి పూజా కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. అలాగే ఆయన తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ ఆలయ నిర్మాణ స్లాబ్ కార్యక్రమానికి హాజరై, ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ. 30,000/- నగదు విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు రవి కృష్ణ, విజయ్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మణరావు తో పాటు పలువురు భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులు పట్టు సాగుతో అధిక లాభాలు పొందవచ్చు

- పట్టు సాగుతో కోరింతకుంట తాండ దేశంలో గుర్తించబడాలి
- ప్రభుత్వాలు అందించే సబ్సిడీలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- కోరింతకుంటలో ఘనంగా సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం
- ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ డైరెక్టర్ ఐఏఎస్ యాస్ మాన్ భాష.







**తలకొండపల్లి జనవరి21 (ప్రజాజ్యోతి):**రైతులు పట్టుపురుగులు సాగు చేయడం ద్వారా లబ్ధి చేకూరి అధిక లాభాలు పొందవచ్చని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర ఆర్టికల్చర్ అండ్ సెరికల్చర్ డైరెక్టర్ ఐఏఎస్ యాస్ మాన్ భాష, రాష్ట్ర పట్టు పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ లతలు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పరిధిలోని కోరింతకుంట తాండాలో బుధవారం పట్టుపురుగుల పరిశ్రమల రిసోర్స్ సెంటర్ ను సెరికల్చర్ మరియు ఆర్టికల్చర్ డైరెక్టర్ ఐఏఎస్ యాస్ మాన్ భాష,పట్టు పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ లత, సెంట్రల్ సిల్క్ బోర్డు సీనియర్ సైంటిస్ట్ వినోద్ కుమార్,ఎడి నాగరత్నం,నేషనల్ అవార్డు గ్రహీత శక్రు నాయక్? తో పాటు మరికొందరు ముఖ్య నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం ప్రారంభించారు త. అంతకు ము ందు గ్రామస్థుల వారికి ఘనంగా పులబోకలతో స్వాగతం పలికారు.

**రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ...**
రైతులు పట్టుపురుగులు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని వారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రితో రైతుల విషయాలను వివరిస్తానని వారు రైతులకు హామీ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని వారి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీలకు అ- తీతంగా పారదర్శకంగా రైతులందరికీ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వం అందించే సబ్సిడీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తలకొం డపల్లి మండల ప్రాంతంలో నీటి వనరులు తక్కువగా ఉన్న కరువు పీడిత ప్రాంతాల్లో రైతులకు మల్బరీ సాగు జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అధికారులందరూ పట్టుపురు గుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని వారికి దిశ నిర్దేశం చేశారు. పట్టుపురుగుల పెంపకం 20నుండి 25 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండేలే చుసుకోవాలన ్నారు. ఒక షెడ్ లో పట్టుపురుగుల పెంపకం ద్వారా 21రోజులకు 1లక్షకు పైగా లాభాలు పొందవచ్చని వారు కొనియాడారు. పట్టుపురుగుల పెంపకం ద్వారా నేరుగా ప్రభుత్వానికి వితరణ చేయవచ్చని దళారులు ఎవ్వరూ అవసరం లేకుండా ఉంటుందన్నారు. ఒక సంవత్సరంలో మల్బరీ,పట్టుపురుగుల పెంపకం దాదాపు పది పంటలు పండిస్తూ రూ. 10పది? లక్షలకు పైగా లాభాలు పొందుతున్నారని పేర్కొన్నారు. సెరి కల్చర్ మరియు హార్టికల్చర్ డైరెక్టర్ యాస్ మాన్ బాష చేస్తున్న కృషి పట్ల అమెకు అభినందనలు తెలిపారు. పేద కుటుంబాలు నిరుపేదం జయించాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని రైతులు తమ పిల్లలను? ఉన్నతంగా చదివించాలని కోరారు. శక్రు నాయక్ తల్లిదండ్రులను ఎమ్మెల్యే అభినంది శాలువాతో సన్మానించారు.

**సెరికల్చర్ మరియు హార్టికల్చర్ డైరెక్టర్ ఐఏఎస్ యాస్ మాన్ బాషా మాట్లాడుతూ..**
పట్టుసాగు ద్వారా వచ్చే లాభాలు పంట పండించే విధానం ప్రభుత్వం అందించే సబ్సిడీలపై వారు రైతులకు వివరించారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే పట్టుపురుగుల పెంపకం లాభసాటిగా మారిందని వారన్నారు. కేంద ప్రభుత్వం పట్టు పరిశ్రమల కోసం సబ్సిడీ కింద రూ. 4,87,500రూపాయలు,రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,42,500 రూపాయలు సబ్సిడీలు అందిస్తుందని వీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో పట్టుపురుగుల పెంపకానికి సబ్సిడీలు ఇవ్వలేదని ఇప్పుడు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం16కోట్ల రూపాయలు కేటాయించి నేరుగా రైతులకు 8కోట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీని కొంతమంది రైతులు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతు న్నారని పట్టుపురుగుల పెంపకంతో రైతులు మంచి లాభాలు పొందుతున్నారనా ్రరు. కోరింతకుంట తాండాలో 68 షెడ్లు ఏర్పాటు చేయడం పట్ల వారికి అభినందనలు తెలిపారు. దేశంలో కోరింతకుండా తండా గ్రామాన్ని గుర్తించబడాలని వారు ఆకాంక్షించారు. 21రోజుల్లోనే మల్బరీ పెంచవచ్చుఅనీ వారు అన్నారు. పట్టుపురుగుల పెంపకంలో జాతీయ అవార్డును అందుకున్న శక్రు నాయక్‌ను అభినందించారు. రాబోయే రోజుల్లో తలకొండపల్లిలో పట్టుపురుగుల ఉత్పత్తులు అధికంగా పెంపకం జరగాలని రైతులను కోరారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారికి సర్పంచ్,ఉప సర్పంచ్‌లతో కలిసి శక్రు నాయక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పట్టు పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ లత, సెంట్రల్ సిల్క్ బోర్డ్ సీనియర్ సైంటిస్టులు వినోద్ కుమార్ యాదవ్,మంజప్ప,ఏడి నాగరత్నం,రంగారెడ్డి జిల్లా డిహెచ?స్ సురేష్ నాయక్,ఏడిహెచ్ అరుణ,మత్యాలు,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,గ్రామ సర్పంచ్ సరోజ రవీందర్ నాయక్,ఉపసర్పంచ్ నరసింహ నాయక్,ఉద్యాన పట్టు పరిశ్రమలో జాతీయ అవార్డు గ్రహీత శక్రు నాయక్,ఏఎంసీ డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి,సర్పంచులు కడారి రామకృష్ణ యాదవ్,జీనుకుంట్ల చంద్రశేఖర్ నాయకులు దేవిడ్,రాజేందర్,బాల్ రెడ్డి,మల్లేష్ మరియు వివిధ గ్రామాల రైతులు,నాయకులు తదితరులు ఉన్నారు.

# రిలే నిరహార దీక్షకు పలువురి సంఘీభావం



**బోయిన్ పల్లి, జనవరి 21. (ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నిన్నటి నుండి మొదలు పెట్టిన రిలే నిరహార దీక్ష విజయవంతం కావాలని, కంటోన్మెంట్ బోర్డు విలీనం అయ్యేంతవరకు తామంతా అండగా ఉంటామని హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్,కూకట్ పల్లి,సనత్ నగర్ తదితర ప్రాంతాల నుంచి పలు కుల సంఘాల నాయకులు, కాలనీ, బస్తీల పెద్దలు, పలు పార్టీల యువజన విభాగం నాయకులు దీక్షా స్థలికి వచ్చి చెప్పడంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ తన దీక్షకు సంఘీభావం తెలిపిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సహకారంతో కంటోన్మెంట్ బోర్డు విలీనాన్ని సాధించి కంటోన్మెంట్ ప్రాంతం కూడా మిగిలిన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి ఫలాలను పొందుతామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తనకు మద్దతు తెలిపిన వారికి చెప్పారు.



# తెలంగాణ లో భారీగా పెరిగిన చికెన్ ధరలు

**- కిలో బ్రాయిలర్ చికెన్ ధర రూ. 300 నుండి 320 మార్కుకు చేరిక**

**- అదే దారిలో కోడిగుడ్ల ధరలు 7 రూ నుండి 9 రూపాయలు**

**- ఉత్పత్తి తగ్గడం, దాణా ఖర్చులే కారణమంటున్న వ్యాపారులు**



**శేరిలింగంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో కోడి మాంసం ధర కొండెక్కింది. కొత్త సంవత్సరం ఆరంభంలోనే వినియోగదారులకు షాకిస్తూ చికెన్ ధరలు ఆకాశాన్నంటాయి. గత మూడు నెలలుగా స్థిరంగా ఉన్న ధరలు, కేవలం రెండు వారాల వ్యవధిలోనే అమాంతం పెరిగాయి. గతంలో కిలో రూ. 260 వద్ద ఉన్న బ్రాయిలర్ చికెన్ ధర, ఇప్పుడు ఏకంగా రూ. 300 మార్కును తాకింది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మార్కెట్?లో స్కిన్?లెస్ చికెన్ కిలో రూ. 300 పలుకుతుండగా, లైవ్ కోడి ధర రూ. 170కి చేరింది. ఫారం కోడి మాంసం కిలో రూ. 180, బండ కోడి మాంసం రూ. 280గా అమ్ముతున్నారు. రానున్న సంక్రాంతి పండుగ డిమాండ్, కోళ్ల ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. కోళ్ల ఫారాల్లో దాణా,రవాణా ఖర్చులు పెరగడం, ఇటీవల కోళ్లకు వ్యాధులు సోకడంతో రైతులు ఉత్పత్తిని తగ్గించడం కూడా ధరల పెరుగుదలకు దారితీసిందని చెబుతున్నారు. గతేడాది బర్డ్ ఫ్లూ భయాలతో చికెన్ ధరలు పతనమైన సంగతి తెలిసిందే. అప్పుడు గరిష్ఠంగా కిలో ధర రూ. 285 దాటలేదు. కానీ, డిసెంబర్ చివరి వారం నుంచి ధరలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. డిసెంబర్ 21న కిలో రూ. 240గా ఉన్న ధర, ఇప్పుడు రూ. 300కు చేరడం వినియోగదారుల జేబులకు భారంగా మారింది. కోడి గుడ్డు ధర ఐదు రూపాయలు ఉండేది సామాన్యునికి కూడా అందుబాటులో ఉండే ధరమరోవైపు, కోడిగుడ్డు ధర కూడా గత కొన్నివారాలుగా రూ. 8.5 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. చికెన్, గుడ్ల ధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ధరల పెరుగుదలతో చాలామంది చికెన్?కు బదులుగా చేపలు వంటి ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు.

# మాదాపూర్ పీఎస్ పరిధిలో అరైవ్ - అలైవ్

**- మాదాపూర్ ఏసిపి శ్రీధర్**




**శేరిలింగంపల్లి,జనవరి 21 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం అరైవ్--అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డుపై ప్రయాణించే పౌరులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్ భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రతీ పౌరుడు ట్రాఫిక్ నియమాలను తుచా తప్పకుండా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. సెల్?ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,రాంగ్?సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. అలాగే హెల్మెట్ ధరించినా దాని బెల్ట్‌ను సరిగా పెట్టుకోకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్ స్పెక్టర్ కృష్ణ మోహన్,మాదాపూర్ డిటెక్టివ్ ఇన్?స్పెక్టర్ విజయ్ నాయక్,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్‌సీలో ట్రాఫిక్ సమీక్ష సమావేశం

**- సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్**



**శేరిలింగంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ లోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్ (పీఎసఓసీ)లో బుధవారం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, ఆధ్వర్యం లో ఉన్నత స్థాయి ట్రాఫిక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్, రోడ్డు భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ప్రమాదకర బ్లాక్?స్పాట్లను గుర్తించి, సరిచేయడం. అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం. ఓఆరర్ వద్ద ట్రాఫిక్ బాటిల్?నెక్లను గుర్తించి, పరిష్కారాలు రూపకల్పన చేయడం. ట్రాఫిక్ అధికారులతో సమర్థవంతమైన జంక్షన్ నిర్వహణ. ఐటీ కారిడార్‌లో రద్దీ సమయాల్లో ఉద్యోగుల రాకపోకల కారణంగా ఏర్పడే ట్రాఫిక్ రద్దీ నియంత్రణ. ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాఫిక్ నియంత్రణల మిశ్రమ విధానం ద్వారా జంక్షన్‌ల వద్ద రద్దీ నియంత్రణ. రోడ్ల వెడల్పు పెంచడం, ఫ్రీ లెఫ్ట్ టర్న్ లేన్‌లు నిర్మించడం. పాదచారుల భద్రత కోసం ఫుట్‌పాత్ లు, స్కైవాక్?లు అభివృద్ధి చేయడం. సర్వీస్ రోడ్?లు, వేర్వేరు మార్గాలు, సురక్షిత రవాణా మార్గాల ద్వారా భద్రత పెంచడం. ప్రధాన రోడ్లలో నీరు నిలిచే ప్రాంతాలను (వాటర్? లాగింగ్) సరిచేయడం. డ్రయినేజ్ సిస్టమ్ మరమ్మతులు, రోడ్డు మరమ్మతులు పూర్తి చేయడం. సిసిటివి కెమెరాలను ప్రధాన జంక్షన్లలో ఏర్పాటు చేయడం. ట్రాఫిక్ సిగ్నల్‌ల మరమ్మతులు, కొత్త సిగ్నల్‌ల ఏర్పాటు. రైలింగులు, వీఎంఎస్ బోర్డులు ఏర్పాటు చేయడం. రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన సమస్యలను చర్చించడం. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ జి. హన్మంతరావు, మేడ్చల్ ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న,మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్లు, ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 50కే.జిల బియ్యం అందజేత



**తలకొండపల్లి జనవరి21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీకి చెందిన ఇస్రాయిపల్లి గ్రామంలో రాశులపల్లి కుమార్ గత వారం రోజుల క్రితం? అనివార్య కారణాల వలన మరణించడం జరిగింది. స్థానిక బిజెపి నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు రాఘవేందర్ గౌడ్ నాయకులతో కలిసి బుధవారం బాధిత కుటుంబ సభ్యులు రాశులపల్లి రేణుక,కూతురు అక్షిత,కుమారుడు సిద్ధులను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. వారికి ఆర్థిక భరోసా కింద 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్,నరసింహ,విజయ్ ,ప్రజాపతి,ఆలీ,శ్రీను,ఆంజనేయులు గౌడ్ తదితరులున్నారు.

## చిలాపూర్ పల్లె గ్రామపంచాయతీలో తేజ్ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి)** చిలాపూర్ పల్లె గ్రామపంచాయతీలో న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై క్యాలెండర్?ను ఆవిష్కరించారు. అలాగే యూనియన్ బ్యాంకు మేనేజర్ ప్రత్యేక అతిథిగా పాల్గొని కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు, తేజ్ న్యూస్ క్యాలెండర్ ద్వారా గ్రామ ప్రజలకు సమకాలీన వార్తలు, ప్రభుత్వ పథకాలు, సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సహా పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద ఆధ్వర్యంలో గాజుల రామారం డివిజన్‌లో చిత్తరమ్మ దేవి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 21(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద వారి ఆధ్వర్యంలో గాజుల రామారాం డివిజన్ చిత్తరమ్మ దేవి 25/1/2026 నాడు జరుగు జాతర ఉత్సవ వాల్ పోస్టర్ ను కుత్బుల్లాపూర్ బిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ప్రచురించిన వాల్ పోస్టర్ ను విడుదల జరిగిందిఈ కార్యక్రమంలో 125 గాజులరామారం డివిజన్ అధ్యక్షులు డి విజయ్ రామిరెడ్డి , సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ , పరుష శ్రీనివాస్ యాదవ్ , అంజన్ గౌడ్ , సాయిబాబా , అజయ్ ప్రసాద్ గుప్త, గోవర్ధన్ రెడ్డి , లక్ష్మణ్ , చెట్ల వెంకటేష్, శివ నాయక్ , నవీన్ , జునైద్ ,ప్రసాద్ , సురేష్ , హనుమంతు నాయక్ , శంకర్ ,అఫ్సర్ తదితర నాయకులు పాల్గొన్నారులి

## జోనల్ కమిషనర్ కు రాజ్యాంగాన్ని అందజేసిన లక్ష్మీనివాస్



**తలకొండపల్లి జనవరి21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర టిఎస్‌స్వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ బుధవారం శంషాబాద్ జోనల్ కమిషనర్? చంద్రకళను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారికి భారత రాజ్యాంగ గ్రంధాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి తదితరులు ఉన్నారు.

## కావలి సంజీవ 2 లక్షల యాభైవేల రూపాయల లోక్ ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 21(ప్రజా జ్యోతి)** కావలి సంజీవ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2. 50 వేల లోక్ మంజూరు చేపించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, నర్సింగరావు, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, దుగ్యాల ప్రసాద్, ఉలిపిశ్యాం, గుమస్తా మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు

**-ఎంపీటీసీ జెడ్పిటిసి జెహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి**




**మహేశ్వరం, జనవరి 21,(ప్రజా జ్యోతి)** ఎంపీటీసీ జెడ్పిటిసి జెహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి జిహెచ?ంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్త లు కలిసి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పన్నం ప్రభాకర్ అన్నారు. మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు ని అభినందించారు.

# రోడ్డుకు అడ్డుగా ఉన్న స్థంబాలను తొలగించండి

**- బిజెపి శాఖ అధ్వర్యంలో ఏఈకి వినతి**

**- తలకొండపల్లి జనవరి21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ జరిగి మూడు సంవత్సరాలు గడుస్తున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించడం లేదని వెంటనే తొలగించాలని కోరుతూ తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు తిరుమని రవి గౌడ్ అధ్వర్యంలో బిజెపి నాయకులు బుధవారం ఏఈకి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తలకొండపల్లిలో రోడ్డు విస్తీర్ణం జరిగి మూడు సంవత్సరాల గడుస్తున్న రోడ్డుకు అడ్డుగా ఉన్న స్థంబాలను తొలగించడం లేదని తెలిపారు. గ్రామ పంచాయతీలోని ఇనుప (ఐరన్) విద్యుత్ స్తంభాలు 30కి పైగా ఉన్నాయని గ్రామంలో ఈ స్థంబాల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ఏఈకి వివరించారు. గ్రామంలో చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు రెండు రోజుల్లో ప్రారంభం అవుతాయి కాబట్టి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు కొనియాడారు. ప్రమాదాలు జరుగకుండా వెంటనే విద్యుత్ స్థంబాలను గుర్తించి పక్కకు



తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శానముని పాండు,బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు,గ్రామ మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,బిజెపి నాయకులు హరి కాంత్ చారి,బోళ్ల శీను,నాని,కుమార్,అశ్వ నరసింహ,దుర్గాపురం కుమార్,నూకం మహేష్,యాదయ్య,చెన్న య్య,శేఖర్ గౌడ్,ఇస్లావత్ వెంకటేష్,కుమార్ తదితరులున్నారు.

# వాలీబాల్ లో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ జట్టు సత్తా

- మొదటి బహుమతి సాధించిన యూత్ జట్టు
- యువతలో ఉన్న ప్రతిభకు, ఐక్యతకు నిదర్శనం
- అసోసియేషన్ తరపున ఉత్సాహంగా పాల్గొన్న 2 జట్లు
- ఐసిఎఫ్ స్కూల్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్




**యాచారం, జనవరి 21 (ప్రజాజ్యోతి):** వాలీబాల్ క్రీడల్లో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ జుట్టు మొదటి బహుమతి సాధించింది. ఆంబోతు తండాలో ఐసిఎఫ్ స్కూల్ ఆధ్వర్యంలో ఇటీవల వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో నందివనపర్తి జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ కి చెందిన రెండు జట్లు సెమీ ఫైనల్ కు చేరుకున్నాయి. హోరాహోరీగా ఉత్కంఠ భరితంగా సాగిన టోర్నమెంటులో ఒక జట్టు ఫైనల్స్ కు చేరుకొని మొదటి బహుమతి సాధించగా సెమీఫైనల్స్ లో మరో జుట్టుకు ఓటమి వరించింది. బహుమతి సాధించిన జట్టు క్రీడాకారులు మాట్లాడారు. ఫైనల్స్ లో గెలుపొందిన జట్టు విజయం వెనుక క్రీడాకారుల కృషి, యూత్ సభ్యుల సహకారం, అసోసియేషన్ ప్రోత్సాహమే ఇందుకు కారణమన్నారు. సెమీఫైనల్స్ లో ఓటమి వరించిన జట్టు క్రీడాకారుల ఆటతీరు, క్రమశిక్షణ, క్రీడస్ఫూర్తి ప్రశంసనీయమైనవని అన్నారు. రెండు జట్లు సెమీఫైనల్స్ లో పరస్పరం తలపడడం గ్రామ యువతలో ఉన్న ప్రతిభకు, ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఇలాంటి మరెన్నో విజయాలు యువత గ్రామానికి అందించాలని ఆకాంక్షించారు.

# ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ప్రాణాలకు రక్షణ కవచం

**-సైబరాబాద్ పోలీసుల మానవీయ ముందస్తు చర్య**



**శేరిలింగంపల్లి,జనవరి 21 (ప్రజాజ్యోతి):**సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్నవారి ప్రాణాల రక్షణే లక్ష్యంగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీసులు మరోసారి బాధ్యతాయుతమైన,మానవీయ పోలీసింగ్‌కు ఉదాహరణగా నిలిచారు. ఇటీవల మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో హిట్ అండ్ రన్ ఘటనలు నమోదవుతున్న పరిస్థితిని గమనించిన పోలీసులు,ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న భిక్షాటనదారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని ముందే అంచనా వేసి, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడంకంటే ముందే నివారించాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్రివెంటివ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్?ను మియాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్?స్పెక్టర్ శివప్రసాద్ పర్యవేక్షణలో మియాపూర్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో



నిర్వహించి,ఉదయం వేళల్లో ఫుట్?పాత్?లపై నివసిస్తూ నిద్రిస్తున్న భిక్షాటనదారులను గుర్తించి వారి భద్రత, సంక్షేమాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలేటి అటమ్ వరల్డ్ ఆశ్రమానికి సురక్షితంగా తరలించారు. మొత్తం 22 మంది భిక్షాటన చేసేవారిని ఆశ్రమానికి చేర్చి,వారికి తాత్కాలిక నివాసం,ఆహారం,సంరక్షణ లభించేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాత్రి వేళల్లో వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా ఫుట్?పాత్?లపై నిద్రిస్తున్న నిరాశ్రయుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. పోలీసులంటే కేవలం శాంతి భద్రతల వరకే పరిమితం కాదంటూ.. ప్రజల ప్రాణాల పట్ల పోలీస్ శాఖకు ఉన్న బాధ్యత, మానవీయ దృక్పథం,ముందస్తు ఆలోచనకు నిదర్శనంగా నిలుస్తోందని, ఇన్?స్పెక్టర్ శివప్రసాద్?తో పాటు మియాపూర్ పోలీస్ సిబ్బంది చూపిన చొరవను స్థానిక ప్రజలు, వాహనదారులు,పౌరులు ప్రశంసిస్తున్నారు.

## చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందజేత

**తలకొండపల్లి జనవరి21 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23,24,25,తేదీలలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్?లకు చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ నిర్వహకులు తమ్మ నరసింహ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కనుక వెంకటయ్య,బేగరి సాయిలు,తుమ్మ మల్లేష్,కిరణ్,పురుషోత్తం,నాగరాజు తదితరులున్నారు.



# 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ని విడుదల చేసిన ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ

**- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి**



**మహేశ్వరం, జనవరి 21, (ప్రజా జ్యోతి)** కందుకూరు మండల చౌరస్తాలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25.26.27.28 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. మహాసభకు వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఐద్వా మహిళా సంఘం మహిళల సమాన హక్కుల కోసం విద్యాబాల్యవిహాల నిషేధం కోసం వరకట్న వేధింపుల నిరోధ చట్టం కోసం స్థానిక సంస్థల 50 శాతం రిజర్వేషన్లు కోసం పోరాటం చేస్తున్నామన్నారు మహిళలపై పెరుగుతున్న వేధింపులు అత్యాచారాలు హింస పై నిరంతరం పని చేస్తున్నామన్నారు కుల దుహంకార హత్యలు పెరిగిపోయాయి అన్నారు పేదరికం ని ఆసరాగా చేసుకుని అద్దె గర్భాల వ్యాపారం హెచ్చరిల్లుతుందని అన్నారు. అందు కోసం మనమందరం నడుము బిగించి పిడికిలెత్తి కదలాలి అన్నారు చారిత్రకమైన హైదరాబాదులో జరుగుతున్న ఈ 14వ మహాసభలకు చైతన్యంతో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగాల కుమార్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బుడ్డీరాపు శ్రీనివాస్, మమత యాదమ్మ, లక్ష్మమ్మ,జంగమ్మ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ క్యాప్రిసియో యూఎస్ టూర్-2026 పోస్టర్ ఆవిష్కరణ

**- పోస్టర్ ను ఆవిష్కరించిన గాయని సునీత, బ్యాండ్ సభ్యులు**



**బంజారాహిల్స్, జనవరి 21 (ప్రజాజ్యోతి ) :** ఏ తెలుగు బ్యాండ్ ఇప్పటివరకు చేయని విధంగా అత్యంత భారీ యూఎస? టూర్కు నాంది పలుకుతూ, బ్యాండ్ క్యాప్రిసియో యూఎస? టూర్ – 2026 పోస్టర్ను ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సునీత హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆమె కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాండ్ క్యాప్రిసియో సభ్యులు ఎక్నాథ్ కిరణ్, శ్రావణ్ మాట్లాడుతూ, తమ సంగీత ప్రయాణ ఆరంభ దశలోనే సునీత తొలిసారిగా తమను యూఎస? టూర్కు తీసుకెళ్లిన సంగీతకారిణి అని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అదే సునీత తమ దాదాపు 30 నగరాల యూఎస? టూర్ పోస్టర్ను ఆవిష్కరించడం తమకు 'ఫుల్ సర్కిల్ మూమెంట్ లా ఉందని, ఇది తమకు 'ఐసింగ్ ఆన్ ద కేక్ 'లా అనిపించిందని వారు భావోద్వేగంగా తెలిపారు. తొలి దశగా 'రైజ్ టూర్' పేరుతో ఫిబ్రవరి–మార్చి 2026లో ప్రదర్శనలు జరగనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, "తమ ప్రారంభ రోజుల్లో చూసిన బ్యాండ్ క్యాప్రిసియో ఈ రోజు 30 నగరాల యూఎస్టూర్కు సిద్ధమవడం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఈ చారిత్రక ప్రయాణానికి ఆరంభం చేయగలగడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ టూర్ ఘన విజయం సాధించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని అన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మున్సిపల్ పరిధిలో హెచ్ఎండిఏ నిధులు**

**15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు, దేవుని ఎర్రవల్లి, రామన్నగూడ, దామరగిద్ద, ఇబ్రహీంపల్లి వార్డు, రంగారెడ్డి కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, రజక నగర్, ఇంద్రారెడ్డి నగర్, ఎర్రోని కొటాల, కందవాడ, నారాయణదాస్ గూడ, పల్గుట్ట, కేసారం, మల్కాపూర్ తదితర ప్రాంతాల్లో హెచ?ఎండీఏ 15 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్టణాలు గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. నూతన మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్లు డ్రైనేజ్ త్రాగునీరు వంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి అధిక నిధులు మంజూరుకు తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. జిల్లాలో చేవెళ్ల మున్సిపాలిటినీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యమనాన్రు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మల్లేష్, మాజీ సర్పంచ్ పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు వెంకటేశం గుప్తా, మధుసూదన్ గుప్తా, జంగీర్, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఖదీర్, పైండ్ల ప్రశాంత్ రెడ్డి, లియాకత్, నవీన్, ఎల్లన్న, ప్రభు సెట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వాహనదారుల క్షేమమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం:

**సిఐ సత్యనారాయణ**

**ట్రాఫిక్ నియమాలతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ**

**సమస్యేదైన పోలీసు వ్యవస్థ అండగా ఉంటుంది**



**యాచారం, జనవరి 21 (ప్రజాజ్యోతి):** వాహనదారుల సురక్షిత ప్రయాణమే అరైవ్ అలైవ్ లక్ష్యం అని సిఐ సత్యనారాయణ అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం మీర్ఖాన్ పేటలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ.. సురక్షితమైన గమ్యానికి చేరుకోవడానికి ట్రాఫిక్ రూల్స్ దోహద పడతాయని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అంతా రోడ్డు నిబంధనలు పాటించాలని చెప్పారు. వాహనదారులకు తమ ప్రయాణంలో జరగరాని ఘటన జరిగితే ఆ కుటుంబాలకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంటుందన్నారు. తల్లిదండ్రులు మైనర్ లైన తమ పిల్లలపై వాత్సల్యంతో వాహనాలు ఇస్తుంటారని కొన్నిసార్లు అదే వారి పాలిట మృత్యువవుతుందని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇస్తే జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నయన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం భారం కాదని భద్రత అని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నియంత్రించాలని చెప్పారు. ఏ సమస్య వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై సైదులు, పోలీసు సిబ్బంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాగో భాగ్యనగర్ లో బాలాపూర్

**ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు తెలిపిన రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు**

**బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు**



**మహేశ్వరం, జనవరి 21,(ప్రజా జ్యోతి)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయవాదులను ప్రత్యేకంగా కలుసుకుని, ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు తమ సంపూర్ణ మద్దతును తెలపడం జరిగిందని బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు తెలిపారు

# మొయినాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ జాకీర్ అహ్మద్



**మొయినాబాద్ : జనవరి21 ( ప్రజా జ్యోతి)**మొయినాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ జాకీర్ అహ్మద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించానని ఆయన తెలిపారు. మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ బైంసాకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ జాకీర్ అహ్మద్ కు స్థానికులు నాయకులు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు,

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- చేవెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ తేజస్విని**

**- శ్రీ సాయి చైతన్య హైస్కూల్లో ఘనంగా క్రీడోత్సవం ప్రారంభం**






**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని చేవెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ తేజస్విని అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ లోని శ్రీ సాయి చైతన్య హైస్కూల్లో ఘనంగా క్రీడోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ తేజస్విని పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దాన్ని సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే కూడా బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి క్రమశిక్షణ శారీరక మానసిక దృఢత్వం పెంపొందించడం లక్ష్యంగా ఈ క్రీడోత్సవం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదానికి గురైన వాటర్ వాషింగ్ సెంటర్

**- పరిశీలించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.**

**తలకొండపల్లి జనవరి21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఎక్స్ రోడ్డు చౌరస్తా ప్రాంతంలో ఉన్న శ్రీ గణేష్ కార్ సర్వీసింగ్ సెంటర్లో మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఈ? ప్రమాదంలో దాదాపు రూ. 3లక్షల 50వేల రూపాయల విలువైన వస్తువులు దగ్ధం అయినట్లు యాజమాని అంతారం నాగేష్ తెలిపారు. ఈ ఘటనను బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పరిశీలించారు. యాజమాని అంతారం గ్రామ కాంగ్రెస్ కార్యకర్త నాగేష్?ను పరామర్శించి. ఈ విషయం పట్ల తహసీల్దారు పరిశీలించి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. బాధితునికి తక్షణ సహాయంగా రూ. 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, నాయకులు రాజేందర్ తదితరులున్నారు.

## మహిళల భద్రతకు మా భరోసా




**దోమ జనవరి 21 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల బొంపల్లి యందు పిల్లల మరియు మహిళల భద్రతకు మా భరోసా అనే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్న పిల్లలు, విద్యార్థుల పై జరిగే దాడులు, ఆగాయిత్యాల పై అప్రమత్తంగా ఉండాలని, తోటి విద్యార్థులకు జరిగే అవమానాలను ధైర్యంగా పెద్దలకు తెలియజేయాలనీ, తెలియని వ్యక్తులతో సన్నిహితశీగా ఉండకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్సు రాజశ్రీ, పూజిత విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ వెంకట్ మరియు ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విబేధాలు వీడి కలిసి ముందుకు సాగాలి

**- నాయకుల మధ్య సమన్వయ లోపం వద్దు**

**- వచ్చే జడ్పీటీసీ ఎంపీటీసీ అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యం**

**- గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు చేరాయి**

**- కందుకూరు మండల కో- ఆర్డినేటర్స్ తో కిచ్చెన్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, జనవరి 21, (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఉచిత సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణాల మాఫీ, సబ్సిడీలు అనేకం అందాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.
తుక్కుగూడ కార్యాలయంలో కందుకూరు మండల నాయకులు, సర్పంచులు, కో-ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా కే ఎల్ ఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ కందుకూరు మండలంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉందని సర్వే నివేదికలు చెబుతున్నాయని చెప్పారు. ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికలోనూ గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని మరోసారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. సీనియర్ నాయకులు, సర్పంచులు, కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య సమన్వయ లోపం ఉండొద్దని కేఎల?ర్ సూచించారు. కలిసికట్టుగా పని చేస్తే 16 ఎంపీటీసీ స్థానాలు, 1 జెడ్పీటీసీల్లో విజయం నల్లేరు మీద నడకేనని కిచ్చెన్నగారు ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ఎలాంటి అభివృద్ధి చేయకుండా జనాలను మభ్యపెట్టి, మాయ మాటలతో ఓట్లు కొల్లగొడుతున్నారని మీడియా, సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని యువకులకు సూచించారు. ప్రతీ ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు పేద, మధ్య తరగతికి అందాయని కిచ్చెన్న గుర్తు చేశారు. విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**- విద్యాధికారి రామచందర్**

**విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలి**




**చౌదాపూర్ మండల (ప్రజా జ్యోతి)** జనవరి 21: వికారాబాద్ జిల్లా చౌదాపూర్ మండల పరిధిలో మందిపాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల విద్యార్థులకు పాఠ్యాలను బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాధికారి రామచందర్ మాట్లాడుతూ. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని, వాటిని సాధించే క్రమంలో నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. దేశ భవిష్యత్తు మొత్తం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని మీరు ఒక రోజు నిర్వహించినందుకు అభినందనలు తెలుపుతూ విద్యార్థుల చేతుల్లోనే భవిష్యత్తు ఉందన్నారు. కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరాలని కోరారు. విద్యార్థులు కలెక్టర్ గా కే. నందిని, జిల్లా విద్యాధికారిగా ఆం .అనూష, జిల్లా ఉప విద్యాధికారిగా ఎస్. మాధురి, మండల విద్యాధికారిగా టీ. హేవ ంల త, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఎస్. అర్చన, మరియు వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులుగా మరికొంత మంది విద్యార్థులు విధులు నిర్వహించరు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ రామచందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంటి యాదమ్మ, నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయులు సీ. యాదయ్య, విజయ శ్రావన్ కువ ార్, అనిల్, రాందాస్, శ్రీనివాస్, జహీర్, ఉపేందర్ రెడ్డి, లక్మయ్య, పాల్గొన్నారు.

# సురక్షితమైనది ఆర్టీసీ ప్రయాణం

**-ఆర్టీసీ ఉద్యోగులకు ఘన సన్మానం**

**-ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలి**

**-ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత**



తాండూరు జనవరి 21 ప్రజా జ్యోతి : – వికారాబాద్ జిల్లా తాండూరు బస్ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత అభినందించారు. బుధవారం రోజు తాండూరు డిపో మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రత మాతోత్సవాల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ప్రతిరోజు లక్షల కిలోమీటర్ల మేరకు ఎంతో మంది ప్రయాణికులను వారి సొంత ప్రాంతాలకు (గమ్యస్థానాలకు) సమయానుకూలంగా, సురక్షితంగా చేరుస్తున్నట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్లకు సురక్షితమైన ప్రయాణం కోసం ప్రజల రక్షణకు సంబంధించి ప్రతిరోజు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. డిపోల్లో విధులకు వెళ్లే ముందు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ వాహనం నడిపే ముందు అందరూ కూడ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుదల చేయడంతో ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలుగడంతో పాటు ప్రమాదాలకు కూడ ఆస్కారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పరిగి , తాండూరు, వికారాబాద్ డిపోలలో విధులు నిర్వహిస్తున్న ప్రమాద రహిత, ఉత్తమ బస్సు డ్రైవర్లను శాలువా, పూలమాలతో సన్మానించి నగదు బహుమతి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం సరస్వతి, ఏ ఎం వి ఐ , డిపో మేనేజర్లు సురేష్ కుమార్, కృష్ణమూర్తి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# భద్రతను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణే లక్ష్యం

- కోకట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.
- 17 ద్విచక్రవాహనాలను సీజ్.







- తాండూర్ డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య

**యాలాల్ జనవరి 21 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా. ఆదేశాల మేరకు తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య ఆధ్వర్యంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకట్ గ్రామం, ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్?ను నిర్వహించారు. కాలనీలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు, ప్రతి ఇంటిని పరిశీలించి అనుమానితుల వివరాలను సేకరించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య మాట్లాడుతూ.. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని,నేరాల నియంత్రణే లక్ష్యంగా ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ”నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడకుండా చూసుకోవాలి. వాహనదారులు తప్పనిసరిగా ఆర్.సి, ఇన్సూరెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను కలిగి ఉండాలి” అని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో సిసి కెమెరాల ప్రాముఖ్యతను డీఎస్పీ వివరించారు. మూడో కన్నుగా పిలవబడే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపి లు చెప్పవద్దని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, పోలీసులకు మరియు ప్రజలకు మధ్య సమన్వయం పెరగడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ యాదయ్య. స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ టౌన్ ఇన్స్?పెక్టర్ సంతోష్ కుమార్, కరణ్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డితో పాటు తాండూర్ సబ్ డివిజన్?కు చెందిన 8 మంది ఎస్.ఐలు మరియు 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగి మున్సిపల్‌పై మళ్లీ బిఆర్ఎస్ పట్టు ఖాయం...!

## గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆరచవతీతీచస్ పార్టీ రాజకీయంగా దూకుడు పెంచుతోంది. పరిగి మున్సిపల్ లో గెలుపు బిఆరచవతీతీచస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పరిగి పట్టణములో బుధవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానిక బిఆరచవతీతీచస్ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ పరిగి మున్సిపల్? పరిధిలో అభివృద్ధి కేవలం బిఆరచవతీతీచస్ తో సాధ్యమని అన్నారు. పార్టీకి క్యాడరే బలం అని, స్థానిక సమస్యలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని అనుకూలంగా మలుచుకునే వ్యూహంతో బిఆరచవతీతీచస్ ముందుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలన్న మహేష్ రెడ్డి పిలుపు, ఈ ఎన్నికలను పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందన్న సంకేతాన్ని ఇస్తోంది. పార్టీ బలపరిచిన అభ్యర్థుల చుట్టూ పార్టీ శ్రేణులను సమీకరించడం, ఇంటింటి ప్రచారం ద్వారా ఓటర్లను ఆకట్టుకునే వ్యూహం బిఆరచవతీతీచస్ బలంగా అమలు చేయనున్నట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో రాష్ట్రస్థాయి నాయకత్వ మద్దతు ఉన్నట్టుగా కార్యకర్తలకు ధైర్యాన్ని ఇస్తోంది. రాజకీయంగా చూస్తే, పరిగి మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే కాకుండా భవిష్యత్ రాజకీయ దిశను సూచించే కీలక ఎన్నికలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుపై ధీమా వ్యక్తం చేయడమే కాకుండా, దాన్ని కార్యాచరణగా మార్చేందుకు నాయకత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుండటం రాజకీయంగా కీలక పరిణామంగా మారింది.

# ప్రజలు ఉపాధి హామీ పనులను సద్వినియోగించుకోవాలి

### సర్పంచ్ లావణ్య రామాంజనేయులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి)** జనవరి 21: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో వీ+చీ=జు+టా లో భాగంగా ఉపాధి హామీ పనులను మల్కాపూర్ గ్రామ సర్పంచ్ సిహెచ్ లావణ్య రామాంజనేయులు,జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు,నర్సరీ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఉపయోగించుకొని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే



**కోడంగల్ జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం హైదరాబాద్ లో కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో కొడంగల్ నియోజకవర్గం బీఆరచవతీతీచస్ పార్టీ సోషల్ మీడియా ,కొడంగల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో బీఆరచవతీతీచస్ పార్టీ నూతన సంవత్సరం క్యాలెండర్, మరియు డైరీ ఆవిష్కరణ చేసిన కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ మండల బీఆరచవతీతీచస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు, వంశి, ,శరత్ గౌడ్, చెన్నకేశవులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన వికారాబాద్ సీఐ భీమ్ కుమార్





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా నందు రోడ్డు భద్రత వాంోత్సవాల సందర్భంగా బుధ వారం వికారాబాద్ పట్టణంలోని ఎన్?టిఆర్ చౌరస్తా వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ పట్టణ సీఐ భీమ్ కుమార్ వాహన దారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, అతి వేగం, రాష్ డ్రైవింగ్, ఓవర్?లోడ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వంటి వాటి వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.